క్లుప్తంగా

విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం 10నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంట్ నిలిపివేశారు. వలిగొండ రోడ్డు నుంచి బస్టాండు వైపు సర్వీస్ రోడ్డు వెంట హైటెన్షన్ విద్యుత్ టవర్లకు సంబంధించిన ఇనుప పిల్లర్లు బిగిస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ముందస్తుగా సమాచారం లేకుండా సరఫరా నిలిపివేయడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు.

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

భువనగిరిటౌన్ : పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు దండు నరేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ప్రమోద్‌కుమార్, దర్గాయిహరిప్రసాద్ ఈరపాక నర్సింహ, పడిగల రేణుక ప్రదీప్, కృష్ణారెడ్డి, జిట్టా మల్లారెడ్డి, నుచ్చు నాగయ్య, గణేష్, అశోక్ ఉపేందర్, క్రాంతి పాల్గొన్నారు

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెపురం బాలనర్సయ్య, సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, దేవునూరి బాలయ్య, పాక జహంగీర్, మల్లెబోయిన రాజలింగం, బుచ్చయ్య, వెంకటయ్య, నరేష్, అయిలయ్య, ప్రభాకర్, రాములు పాల్గొన్నారు.

గ్యారంటీ స్కీమ్‌లపై ప్రచారం

బీబీనగర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లపై సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, మండల నాయకులు శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్, బస్వయ్య, లక్ష్మయ్య, మనోహర్, జహంగీర్, ప్రవీణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళి

రామన్నపేట : ఎంఎస్ స్వామినాథన్ మృతికి సంతాపంగా మండల కేంద్రంలో సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, శ్రీనివాస్,నాగటి ఉపేందర్, బల్గూరి అంజయ్య, హన్మంత్, దోమలపల్లి నర్సింహ, సోములు, మెట్టు శ్రవన్, మోటె సైదులు, రమేష్, గట్టు పరమేష్ పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే మదర్‌డెయిరీ ధ్యేయం

రాజపేట: పాడి రైతుల సంక్షేమమే మదర్‌డెయిరీ ధ్యేయమని మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో పాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రైతులకు బ్యాటరీ లైట్లు, టిఫిన్ బాక్సులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రాంరెడ్డి, పాల సంఘం చైర్మన్ నర్సింహులు, సర్పంచ్ ఎడ్ల స్వరూప, శేఖర్, వీరయ్య, ఉప్పలయ్య, మహేష్, నగేషమ్మ, యాకయ్య పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

చౌటుప్పల్ : బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో జరిగిన బీజేపీ ప్రవాస్ యోజనలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల కోట్ల రూపాయలతో రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసుల వెంకటేశం, గోశిక నీరజ, కడారి కల్పన, మలిగె వనజ, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, కడవేరు పాండు, ఐలయ్య, రంగయ్య, సురేష్, తదితరులు ఉన్నారు.

సీఐటీయూలో చేరిన అంగన్‌వాడీ ఉద్యోగులు

మోత్కూరు : మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తెలంగాణ జేఏసీ నుంచి 135 మంది అంగన్‌వాడీ ఉద్యోగులు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరిగిన అంగన్‌వాడి యూనియన్ ప్రాజెక్టు సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేషం, అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలివేరు రమాకుమార్‌ల సమక్షంలో అంగన్‌వాడి ఉద్యోగులు చేరారు. అనంతరం ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎం.ఉపేంద్ర, కార్యదర్శిగా సీహెచ్ నర్మద, ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి, సహాయ కార్యదర్శిగా నిరీక్షణ, కోశాధికారిగా స్వప్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పుష్ప, యాదలక్ష్మి, వాణి, మహేశ్వరి, ఉమ, సుశీల, శ్రీలత, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మాగాంధీ జయంతి

జిల్లావ్యాప్తంగా మహాత్మాగాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గాంధీజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్


భువనగిరిటౌన్ : నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నాయకులు


భూదాన్‌పోచంపల్లిలో..


యాదగిరిగుట్టరూరల్: కాచారంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్


యాదగిరిగుట్టరూరల్: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ఆత్మకూరు(ఎం) : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువకులు


బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయంలో..


మోటకొండూర్: గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


వలిగొండ : మహాత్మా గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి


బీబీనగర్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


సంస్థాన్ నారాయణపురం: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


ఆలేరురూరల్ : గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు


అడ్డగూడూరులో..


గుండాలలో..


రామన్నపేట లో..


చౌటుప్పల్ : మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు


యాదగిరిగుట్ట : మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వడ్లోజు వెంకటేశ్


తుర్కపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..


భువనగిరి రూరల్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అడ్డంకులు : ఎమ్మెల్యే


ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బీబీనగర్: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు కలిగిస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జియాపల్లి, రాయరావుపేట, జమీలాపేట, నెమురగొముల, బీబీనగర్, కొండమడుగు, జైనపల్లి, గుర్రాలదండి, జంపల్లి గ్రామాల్లో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, కమ్యూనిటీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

వలిగొండ : మండలంలోని వేములకొండ ఎంపీటీసీ సామ రాం రెడ్డి, ముద్దాపురం సర్పంచ్ పెద్దిటి ఉప్పల్ రెడ్డితో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ కేసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి , ఉప సర్పంచ్ నర్మద వెంకటరెడ్డి , వెంకటరెడ్డి, వాకిటి కొండల్ రెడ్డి, గుర్రం కృష్ణ రెడ్డి, ధర్మా రెడ్డి, యాది రెడ్డి, ముత్యాలు, నవీన్ , అనిల్ , మదనాచారి, కిష్టయ్య , లక్ష్మయ్య , చంద్రయ్య, పెద్ద వెంకట్ రెడ్డి, ఉమా రెడ్డి, బక్కా రెడ్డి , దయాకర్ రెడ్డి, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

మోత్కూరు : చేనేత పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను మార్చుకునేలా బుద్ధి మార్చాలని కోరుతూ మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన పలువురు చేనేత కార్మిక సంఘం నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు , పాలడుగు చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, గుండు కృష్ణమూర్తి, చేనేత నాయకులు జెల్ల సత్యనారాయణ, ఎలగందుల అంబదాసు, గుండు ఆనంద్, కూరపాటి భిక్షపతి, జెల్ల సుదర్శన్, చింతకింది సోమరాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


రాజాపేట : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు చంద్రయ్య, రమేశ్, విఠోబా, నాగార్జునచారి, మధుసూధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జాకియా, రమాదేవి, విజయనిర్మలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విజయ, సౌజన్య, అమృత, ధనలక్ష్మి, జానకి, భార్గవి, శ్రీశైలంచారి, రామదాసు, సత్యనారాయణ, శ్రీనివాస్, గోదాసు సతీష్, శ్రీశైలంయాదవ్, శివరాజు, రమేశ్, బాలనర్సింహ, మహేశ్, సురేశ్, చక్రపాణి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంఈఓ ఉపేందర్ రెడ్డి, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు పాకాల క్రిస్టోఫర్ జోసెఫ్, వెంకన్న, ఉపేందర్, నజీర్‌లను సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

ప్రశంసా పత్రాలు అందజేత

భూదాన్‌పోచంపల్లి : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో స్వచ్ఛందంగా శ్రమదానం చేసిన వారికి సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు నుస్రత్‌షరీఫ్, సయ్యద్ అజ్జు, ఏఈ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, మున్సిపల్‌సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ గీతారెడ్డికి వినతి

వలిగొండ : మండలంలోని గ్రామ పంచాయతీల ఖాతాల్లో ఎస్ఎఫ్‌సీ, 15 ఫైనాన్స్ నిధులు జమ కావడం లేదని ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పలువురు సర్పంచ్‌లు సోమవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉలిపె మల్లేశం, సోలిపురం సాగర్ రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి, మద్దెల మంజుల, బొడ్డుపెల్లి ఉమా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలవాలని పూజలు

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుకుంటూ మోత్కూరులోని గాంధీనగర్‌లో గణేషుడి విగ్రహం వద్ద సోమవారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల పరమేష్, నగేష్ పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారుల నియామకం

ఆత్మకూరు(ఎం): సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలో సెక్టోరియల్ అధికారులుగా పీఆర్ ఏఈ సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ఐబీ ఏఈ వెంకటరమణ, ఏఓ శిల్పను నియమించినట్లు మండల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆడెపు అండాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటు హక్కును వినియోగించాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. సోమవారం మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుంప వెంకటమ్మ, ఆర్‌ఐ చిప్పలపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : ఎస్సీ కులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ ఉపకులాల వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి ఉపకులాల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడ్డం యాదగిరి, విష్ణుమూర్తి దుర్గేష్, స్వామి, సంజీవ, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ఆత్మకూరు(ఎం): గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సోమవారం గ్రామ సభలను నిర్వహించారు. సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అధ్యక్షతన వహించిన గ్రామ సభలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, ఆనంద్, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

రైతు బంధు సభ్యులకు సన్మానం

మోత్కూరు : రైతుబంధు సమితి సభ్యులుగా నియామకమైన మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగ శ్రీను, దబ్బెటి శైలజలను సోమవారం పలువురు సన్మానించారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, ఎండీ.అయాజ్, కె.రమేష్, కె.సైదులు, చుక్క అశోక్, శ్రీను, కె.నాగరాజు, చెడిపల్లి ఆనంద్, ప్రవీణ్, కూరెళ్ల సురేష్, ప్రవీణ్, చిన్నా, గణేష్, సునీల్ పాల్గొన్నారు.

ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి : భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య భువనగిరి, మోత్కూర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లియాఫీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లియాఫీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సుదర్శన్ , కార్యదర్శి గుగులోతు వెంకన్న, మల్లేశం, వెంకట్‌గౌడ్, వీరారెడ్డి, చంద్రమౌళి, రాంబాయి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, రాంచందర్, ఆంజనేయులు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి పెద్దపీట

యాదగిరిగుట్ట : వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. రాజాపేట మండలం బేగంపేటకు చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు దేవనపల్లి అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సింహులు, నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు ఎర్రగోకుల ప్రసాద్, ర్యాకం మహేందర్, గద్ద భాను సోమవారం ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితనే సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతాయన్నారు. రైతును రాజును చేసే విధంగా రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ వంటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగిర్తి రాజీరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు పల్లె సంతోష్‌గౌడ్, బేగంపేట సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ శ్రీలత, సీస బాలకృష్ణ, భాస్కర్, భిక్షపతి, సుమన్, సురేష్ పాల్గొన్నారు.

జనియా అమీన్ అలీకి సన్మానం

భువనగిరి : పియానో సంగీతంలో ప్రతిభ కనబరిచి లింకన్ ఆఫ్ బుక్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న జనియా అమీన్ అలీ సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డితో కలిసి రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్‌ని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా జనియా అమిన్ అలీని గవర్నర్ శాలువాతో సన్మానించి అభినందించారు.

ట్రాక్టర్ ట్రాలీ అపహరణ

మోత్కూరు : గుర్తుతెలియని వ్యక్తులు వ్యవసాయ బావి వద్ద పార్కు చేసి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని అపహరించారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మంగళిగడ్డ వద్ద ఆదివారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. పురుగుల అంజయ్య తన వ్యవసాయ బావి వద్ద ట్రాక్టర్‌ను పార్కు చేశాడు. అర్ధరాత్రి ట్రాక్టర్‌కు ఉన్న ట్రాలీని గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. అంజయ్య రాత్రి అంబాలకు వినాయక నిమజ్జనానికి వెళ్లి తుర్కలశాపురానికి వస్తుండగా ట్రాక్టర్ ఇంజన్ ఒక్కటే ఉండటంతో అనుమానం కలిగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కృషి


ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరురూరల్ : సబ్బండ వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేదర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే అండర్‌పాస్ నిర్మాణంలో భాగంగా రైల్వేగేటు దగ్గర ఉన్న ఇళ్లు, షాపులు ఉన్న వారికి ఎలాంటి పట్టాలు లేకున్నా సరే వారికి ఇళ్ల పట్టాలతో పాటు నష్టపరిహారం చెల్లించామని పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకులు రాద్ధాంతం చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారే తప్పా.. సమసల్యను ఎలా పరిష్కరించుకుందామనే ఆలోచన లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంరయ్య, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, బేతి రాములు, జంపాల దశరథ, కుండె సంపత్, పుట్ట మల్లేషం, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, సంపత్ పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

యాదగిరిగుట్ట రూరల్: గాంధీ మార్గం అనుసరణీయమని ప్రభుత్వవిప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని కాచారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, రాంరెడ్డి, రవీందర్ గౌడ్, వెంకటయ్య, సర్పంచ్ అరుణ, అంజయ్య స్వామి, విజయ లక్ష్మి, ఎంపీటీసీ సుగుణ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు


యాదవ సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లింగయ్య, దూదిమెట్ల బాలరాజు

రామన్నపేట : కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఎన్నారం గ్రామంలో రూ. 40లక్షతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులకు, వెల్లంకి, సిరిపురం, సర్నేనిగూడెం గ్రామాల్లో సీసీరోడ్లు, కమ్యూనిటీహాళ్లు, పీహెచ్‌సీ సబ్‌సెంటర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామన్నపేటలో షీప్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుతో కలిసి యాదవసంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో టిక్కెట్లు అమ్ముకునే సంస్కృతి గల కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏమీ మేలు చేస్తారన్నారు. గత పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఓట్లకోసం వాడుకున్నారే తప్పా వారి బాగోగులు పట్టించుకోలేదన్నారు. గడిచిన నాలుగేళ్లలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసిన బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి, సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, మెట్టు మహేందర్‌రెడ్డి, ధర్నె రాణి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లమ్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బడుగు రమేష్, గొరిగె నర్సింహ, అఖిలభారత యాదవ మహాసభ జిల్లాఅధ్యక్షుడు చుక్కల సత్యంయాదవ్, వర్కింగ్‌ప్రెసిడెంట్ అయోధ్యయాదవ్, ముక్కాముల దుర్గయ్య, ఆనంద్‌యాదవ్, సింగనబోయిన మల్లేష్‌యాదవ్, ముక్కెర్ల సతీష్‌యాదవ్, తిరుగుడు మల్లికార్జున్, గ్రామీణ వైద్యులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత్‌రావు, మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలి


దీక్షకు మద్దతు తెలుపుతున్న గోద శ్రీరాములు

రాజాపేట : రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. రఘునాథపురం గ్రామాన్ని మండలం చేయాలని పొట్టిమర్రి చౌరస్తా వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సోమవారం ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గాడిపల్లి శ్రవణ్ కుమార్, వంచ వీరారెడ్డి, ఎంపీటీసిలు బుడిగె రేణుక పెంటయ్య, ఎర్రోళ్ల స్వరూప బాబు, లింగం, పోచయ్య, దస్తగిరి, రచ్చ నర్సింహులు, తిరుపతయ్య, సత్యనారాయణ, భిక్షపతి, భూపాల్ రెడ్డి, కొమురయ్య, చల్లూరు చిన పోచయ్య, పెద్ద వెంకటేష్, రమేష్, సిద్ధిరాములు నగేష్, సోమయ్య, మురళి, బొమ్మ నరేష్, శ్రీను పాల్గొన్నారు.

భువనగిరిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : భువనగిరిలోనే ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ భువనగిరి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల భువనగిరి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం ఆగదని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం లో భువనగిరి డెవలప్‌మెంట్ సభ్యులు మెరుగు మధు, పులి వెంకటేష్, దేవరకొండ నర్సింహా చారి, కొత్త బాలరాజ్, మాటూరి అశోక్,మరియు అఖిలపక్ష పార్టీ నాయకులు సుర్వి శ్రీనివాస్, శోభన్ బాబు, ఇమ్రాన్,రత్నపురం బలరాం,అతహర్, రమేష్, షకీల్, వాహెద్ తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న బీడీఎఫ్ నాయకులు